జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175631, 9908327950
7989694528, 9440231967



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
## నిజామాబాద్
గురువారం ,18, జులై 2024 3 పేజీలు

## తెలంగాణ హోటల్ ప్రారంభం



# ప్రత్యేక అధికారుల పాలనలో
# పడకేసిన పారిశుద్ధ్యం

**మండల వ్యాప్తంగా ప్రభలుతున్న సీజనల్ వ్యాధులు**

**విజృంభిస్తున్న విష జ్వరాలు కిక్కిరిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు**

**(ప్రజా జ్యోతి):** ప్రజా ప్రతినిధుల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన రావడంతో పల్లెలను పట్టించుకునే నాధుడే లేక గ్రామాలలోని పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించిన అధికారుల యొక్క శాఖలు వేరే కావడంతో వారు వారికి సంబంధించిన శాఖలపై దృష్టి పెట్టడంతో వారికి ఇచ్చిన గ్రామాలలోని పనులపై దృష్టి సారించడం. చాలా ఇబ్బందికరంగా మారింది. కొన్ని గ్రామాలలో అధికారులు గ్రామాలకు రాకుండానే సంబంధిత కార్యదర్శులతో పని చేస్తున్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**బోధన్, జూలై 17 (ప్రజా జ్యోతి) :**
బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో రైతులతో కలిసి బుధవారం పాలాభిషేకం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ బెల్లా సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చడం రైతులకు ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పనిచేసే విధంగా నిర్ణ యాలు తీసుకోవడం హర్షం వ్యక్తం చేశారు. నేటి నుండి రైతుల ఖాతాలో ఒక లక్ష రూపాయల రుణం వారి వారి ఖాతాలో జమ ఐతున్నందుకు ఎస్సీ,ఎస్టీ, బిసి,చిన్న,సన్నకారు రైతులు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంగాధర్ మాది గ,మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ సాయిలు మాదిగ, సీనియర్ నాయకులు బాపుల సాయిలు మాదిగ, బండారి పల్లి తిరుపతి అంబేద్కర్ కాలనీ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి శ్రీ విఠలేశ్వర మందిరంలో ఘనంగా ఏకాదశి పూజలు





**కోటగిరి, జులై 17, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో ఆషాడ మాసం ఏకాదశి సందర్భంగా సంధ్య విజయ మహారాజ్ ఆధ్వర్యంలో పాండురంగానికి నూతన వస్త్రాలు ఆభరణాలు అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మందిరము ప్రాచీన కాలం నుండి నెలకొన్నదని ఈ దేవస్థానానికి పండర్పూర్ దేవస్థానానికి అయోవా సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు పండర్పూర్ దేవస్థానం భక్తులు కూడా వచ్చి ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు ఈరోజు సాయంత్రం కోటగిరి గ్రామంలో గావ్ దిండు తో ఊరేగింపు నిర్వహించారు వచ్చి అనంతరం ఆలయంలో భజనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆడపిల్లలు ప్రత్యేక నృత్యాన్ని నిర్వహించారు రాత్రి వేళలో ప్రత్యేక భజన నిర్వహిస్తామని ఉదయం ఉపవాసం ఉన్నవారికి అన్నదాన కార్యక్రమం అలా కమిటీ సభ్యులు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నీలి సంతోష్, కమ్మరి పెద్ద గంగాధర్, కోయ్యూర్ చిన్న సాయిలు, బాబయ్య, కాపు కొండ శ్రీనివాస్, గాండ్ల చౌదరి భూమయ్య, ఎల్లప్ప, శకుంతల, మౌనిక, గ్రామంలో ఉన్న భక్తులందరూ పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జర్నలిస్టు సమాజమే డబ్ల్యూజెఐ లక్ష్యం

**ఎం ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు రవిశంకర్ అల్లూరి**

**డబ్ల్యూ జే ఐ సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించిన నేతలు**




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
ఆరోగ్యకరమైన జర్నలిస్టు సమాజం, ఆరోగ్యకరమైన జర్నలిస్ట్ పరివారం బి ఎం ఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ ఉద్దేశమని బి ఎం ఎస్ అఖిలభారత కార్యవర్గ సభ్యుడు రవిశంకర్ అల్లూరి అన్నారు. కరీంనగర్ పట్టణంలో బిఎమ్ఎస్ అనుబంధ డబ్ల్యూ జే ఐ జిల్లా శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు దీపంలా సమాజానికి వెలుగునిస్తున్నారని, అయితే దీపం కింద చీకటిలా వారి పరిస్థితులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమైక్య పోరాటాలకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. జర్నలిస్టులకు సంబంధించి సంఘాలు ఏవి ఉన్నా, అవి జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడడం పరమావధిగా భావించాలన్నారు. జర్నలిస్టులకు కార్పొరేట్ స్థాయిలో విద్య, వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. జర్నలిస్టుల బాధలను అర్థం చేసుకొనే సంఘాల అవసరం ఉందన్నారు. జాతీయ వాద జర్నలిస్టులను ఏకం చేసి జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడేందుకు, దేశ పురోభివృద్ధికి పాత్రికేయులు దోహదపడేలా కృషిచేసి వారి సంకల్పాలను సామరస్యతతో నెరవేర్చేందుకు జాతీయస్థాయిలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించిన విషయాన్ని గుర్తు చేశారు. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నందనం కృపాకర్ సభకు అధ్యక్షత వహించారు. దేశంలోనే అతిపెద్ద, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద కార్మిక సంఘమైన భారతీయ మజ్దూర్ సంఘ్ కు అనుబంధంగా డబ్ల్యూజెఐ ఏర్పటై ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారం గుర్తింపు పొంది ఇప్పటికే 16 రాష్ట్రాలలో కార్యకలాపాలు చేపడుతుందని రవిశంకర్ తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సాధించే క్రమంలో మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిందన్నారు. తెలంగాణలోని జిల్లాలో కమిటీల ఏర్పాటు, సభ్యత నమోదు ప్రక్రియ కూడా ప్రారంభమైందని కరీంనగర్ లో ప్రారంభమైన సభ్యత నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఇందులో జర్నలిస్టులు అందరూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు సభ్యత్వ నమోదు ప్రక్రియ అంత ఆన్లైన్లో జరుగుతుందన్నారు. 35 సంవత్సరాలుగా ఓ జర్నలిస్టు సంఘంలో పనిచేసిన సీనియర్ పాత్రికేయులు తాడూరి కరుణాకర్ తో పాటు కరీంనగర్ జిల్లాలోని మండలాల నుండి వచ్చిన పాత్రికేయులు సుమారు వందమంది సభ్యత్వాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజెఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనిల్ దేశాయ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివాజీ, ఆయా మండలాల పాత్రికేయులు పాల్గొన్నారు.

## ముస్తాబాదు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ గణేష్




**ముస్తాబాద్ జూలై 17(ప్రజాజ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల నూతన ఎస్ఐ గా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో సి హెచ్ గణేష్ మంగళవారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఉన్న ఎస్ఐ శేఖర్ రెడ్డి బదిలీ పై కరీంనగర్ కు వెళ్లగా ఆయన స్థానం లో గణేష్ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గణేష్ కి పలువురు రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- రైతులను ఉద్దేశించి మాట్లాడనున్న సీఎం రేవంత్ రెడ్డి
- సంబరాలకు ముస్తాబవుతున్న రైతు వేదికలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**జమ్మికుంట, జూలై17( ప్రజా జ్యోతి):**



హుజురా బాద్ నియోజకవర్గం లోని రైతు వేదికలు సంబరాలకు ముస్తాబవుతున్నాయని, రైతుల రుణమాఫీ కి ఇచ్చిన హామీని నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు, రైతు వేదికలను ముస్తాబు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు రైతుల ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారు. ఇట్టి కార్యక్రమాన్ని టీవీ మానిటర్ ద్వారా రైతులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించేలాగా వ్యవసాయ అధికారులు రైతు వేదికల వద్ద అన్ని ఏర్పాట్లు చేసి రైతులను రైతు వేదికల వద్ద కి వచ్చేలా చూడాలని ప్రణవ్ పిలుపునిచ్చారు..ఇట్టి కార్యక్రమము విజయవంతం చేయుట కొరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులను చైతన్యం చేస్తున్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 17**
మండలంలోని దుర్గనగర్ కింది తండాలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఏఎస్ఐ గంగాధర్ తెలిపారు. మృతురాలికి సుమారు 75 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు. మృతురాలి ఒంటి మీద ఎరుపు,తెలుపు డబ్బాల నైటీ కలదు. ముఖంపై క్రిములు పరుతున్నందున గుర్తు పట్టుటకు వీలుగా లేదన్నారు. స్థానికుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.